మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 87 | ఆదివారం 16 మార్చి 2025 | గురువారం 27 మార్చి 2025 | వెల : 2-00



## ఇఫ్తార్ విందుకు హాజరైన వైఎస్ జగన్

**స్వర్ణసాగరం, విజయవాడ:** రంజాన్ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విజయవాడ ఎన్‌ఏసీ కల్యాణ మండపంలో జరుగుతున్న ఇఫ్తార్ విందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు వైఎస్ జగన్ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

## మీ కథలు
# మీ భావాలతో పనిలేదు
### మెదడుకు పదును పెట్టండి

- విజ్ఞాన ప్రదర్శన చేయొద్దు
- 40 ఏళ్లుగా ఉపన్యాసాలు వింటున్నా
- కోనసీమ అందాలు సినిమాలో చూస్తున్నాం
- కానీ... తలసరి ఆదాయంలో ఎక్కడుంది?
- శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నారు
- కానీ, అభివృద్ధిలో జిల్లా అడుగున ఉంది
- నేతలు, అధికారులు కలిసి పనిచేయాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం దిశా నిర్దేశం




**అమరావతి, స్వర్ణసాగరం**

"మీరు కలెక్టర్ల సదస్సు కోసం సిద్ధం కాకుండా గౌరవ పౌరుల్లా వస్తున్నారు. కానీ, బాధ్యతగల పౌరులుగా అన్ని విషయాలు తెలుసుకుని రావాలి. ఐఏఎస్ కోసం ఎంత ప్రిపేర్ అయ్యారో అంతకంటే మెరుగ్గా మీ సంసిద్ధత ఉండాలి." అని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాగితాలు చదవడానికి కలెక్టర్లు వస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. ఐపీఎస‌ల్లో కొందరు చాలా కొత్తగా, సృజనాత్మకంగా ఆలోచిస్తున్నారని, కొత్త యాప్స్ తీసుకొస్తున్నారన్నారు. కానీ, ఐఏఎసలు అలా ఉండటం లేదని అసంతృప్తి వ్యక్తం ఏశారు. "మీరు అడ్మినిస్ట్రేషన్ సర్వీసలో ఉన్నారు. కానీ, మెరుగ్గా పనిచేయడం లేదు. మీ నాలెడ్జ్ ఇక్కడ చూపిస్తున్నారు. నాకు కావాల్సింది అది కాదు.

- మిగతా 3లో



## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ

- తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జి
- అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి
- వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం
- దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుంది

## కుప్పం పర్యటనలో
# నారా భువనేశ్వరి

**స్వర్ణసాగరం కుప్పం**



విజ్ఞానం రెండు వైపులా పదునున్న కత్తి అని.. అలాంటి విజ్ఞానాన్ని విధ్వంసం కోసం కాకుండా వికాసం కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. విజ్ఞానంతో నడిచే ఆర్థిక వ్యవస్థ చంద్రబాబు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో నాలుగు రోజుల పర్యటన కోసం విచ్చేసిన భువనేశ్వరి తొలిరోజైన బుధవారం గుడుపల్లె, కుప్పం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. గుడుపల్లె మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థులతో, అదే మండలం గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజ్ఞానాన్ని విధ్వంసానికి కాకుండా వికాసం కోసం వినియోగించాలని విద్యార్థులకు హితవు పలికారు. సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకుని రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాల మెరుగదల కోసం చేస్తున్న కృషిని భువనేశ్వరి ఈ సందర్భంగా ప్రస్తావించారు. గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో భువనేశ్వరి ముచ్చటిస్తూ చంద్రబాబు నాయకత్వం మీద రాష్ట్రం మొత్తం ఎంతో నమ్మకం పెట్టుకుని అద్భుత విజయాన్ని కట్టబెట్టిందన్నారు. ఆ నమ్మకాన్ని ఆయన వమ్ము చేయరని చెప్పారు. పథకాలు కొంచెం ముందు వెనుక అవ్వొచ్చు కానీ, అమలు చేయడం మాత్రం పక్కా అన్నారు. ప్రజలు కొంచెం ఓపిక పడితే అన్నీ నెరవేరుతాయని భువనేశ్వరి భరోసా ఇచ్చారు. సాయంత్రం భువనేశ్వరి కుప్పంలోని పీఈఎస్ గెస్ట్ హౌస్‌లో టీడీపీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లూలూ గ్రూప్‌నకు
# తిరిగి భూ కేటాయింపు

**అమరావతి, స్వర్ణసాగరం**




చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హార్బర్ పార్క్ సమీపంలో లూలూ గ్రూప్‌నకు గతంలో కేటాయించిన 13.83 ఏకరాలను తిరిగి ఆ గ్రూప్‌నకు ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. విశాఖపట్నంలో లూలూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. అలాగే ఏపీఐఐసీ ద్వారా లూలూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అదే విధంగా విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖపట్నం నగరంలో లూలూ గ్రూప్ సంస్థ అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం, పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు పరిశ్రమల శాఖ ఇప్పటికే వెల్లడించింది. 2017లోనే విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 2023లో లూలూ గ్రూప్‌నకు గత ప్రభుత్వం చేసిన భూకేటాయింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మళ్లీ షాపింగ్ మాల్‌తోపాటు హైపర్ మార్కెట్‌ల నిర్మాణం చేసేందుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించి భూ కేటాయింపులు చేయాల్సిందిగా ఏపీఐఐసీని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశించారు. 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో విశాఖపట్నంలో లూలూ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు.. నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆ క్రమంలో గత టీడీపీ ప్రభుత్వం చేసుకున్న పలు ఒప్పందాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందులో లూలూ గ్రూప్ సైతం ఉంది. అయితే లూలూ గ్రూప్ తమిళనాడులో తన పెట్టుబడులు పెట్టింది. ఇక 2024లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ఈ ఏడాది జనవరిలో సీఎం చంద్రబాబుతో లూలూ గ్రూప్ సంస్థల అధినేత అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు లూలూ కంపెనీ తన ఆసక్తిని కనబరిచింది. దీంతో గతంలో కేటాయించిన భూమిని తిరిగి కేటాయిస్తూ.. కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## హామీ నెరవేరింది...
# సంతోషంగా ఉంది


- పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు
- బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్
- నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య



**స్వర్ణసాగరం పిఠాపురం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి

- మిగతా 3లో



## లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు

- నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా
- నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారు
- 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదు
- కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదు
- ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్
# మార్చి 31 వరకే అవకాశం

- ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా
- ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారు



**స్వర్ణసాగరం అమరావతి**

దీపం-2 పథకం లో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోంద న్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్

- మిగతా 3లో

# ఆ తీర్పు అమానుషం..
# సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. తీర్పులోని కొన్ని విషయాలు తమనెంతో బాధించాయన్న ద్విసభ్య ధర్మాసనం.. ఈ వ్యవహారానికి సంబంధించి కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వివరణ కోరుతూ బుధవారం నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో తీర్పు ఇచ్చిన జడ్జి రామ్ మనోహర్ నారాయణపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దుస్తులను పట్టుకుని లాగటం, వక్షోజాలను తాకడం లాంటి చేష్టలు అత్యాచార నేరం కిందకు రావని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ నారాయణ అభిప్రాయపడ్డారు. అయితే మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ తీర్పును సుమోటోగా సర్వోన్నత న్యాయస్థానం విచారణకు చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ కేసును విచారణ చేపట్టింది. ఈ నెల 17న ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ చేసిన వ్యాఖ్యలు న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ మేధావుల దగ్గరి నుంచి సామాన్యుల దాకా ఆందోళన వ్యక్తం చేశారు. "అలహాబాద్ హైకోర్టు తీర్పు కాపీ చదువుతుంటే బాధేస్తోంది. ఇదొక సున్నితమైన అంశం అనే పట్టింపులేకుండా తీర్పు ఇచ్చారు. ఇదేదో క్షణికావేశంలో చేసింది కూడా కాదు. తీర్పును నాలుగు నెలలపాటు రిజర్వ్ చేసి మరీ వెల్లడించారు. అంతే.. సరైన స్పృహతోనే ఈ తీర్పు వెల్లడించినట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో తీర్పుపై స్టే విధించేందుకు మేం బాగా ఆలోచిస్తుంటాం. కానీ, తీర్పు కాపీలోని 21, 24, 26 పేరాలు చదివాక.. అమానుషంగా అనిపించింది. అందుకే స్టే విధిస్తున్నాం" అని సుప్రీం కోర్టు వెల్లడించింది. ధర్మాసనం వ్యాఖ్యలతో సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం ఏకీభవించారు. ఈ తరుణంలో జస్టిస్ గవాయ్ కలుగజేసుకుని ఇది తీవ్రమైన అంశం. సున్నితమైన అంశంగా భావించకుండా సదరు జడ్జి తీర్పు ఇచ్చారు. న్యాయమూర్తి వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయి. ఆయన గురించి ఇలా మాట్లాడుతున్నందుకు క్షమించాలి" అని తుషార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.





**అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పుపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు**

వీ ద విమెన్ ఆఫ్ ఇండియా అనే సంస్థ ఆందోళనలు.. బాధితురాలి తల్లి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా కేసు దర్యాప్తు చేపట్టింది. అయితే ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఇంతకు ముందే ఓ పిటిషన్ దాఖలైంది. అయితే జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ ప్రసన్న బీ వరాలే దానిని విచారణకు స్వీకరించలేదు.

**కేసు నేపథ్యం ఇదే..**

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్‌లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. ఆపై అత్యాచారానికి యత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

# అద్దెంటి కుర్రాడితో భార్య అలా..
# కట్ చేస్తే ఏడడుగుల గోతిలో..

**రోహ్‌తక్:** హర్యానాలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తితో తేన భార్య వావాహేతర సంబంధం పెట్టుకుందనే కారణంగా సదరు వ్యక్తిని భర్త దారుణంగా హత్య చేశాడు. అతడు బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల ప్రకారం.. హర్యానాలోని రోహ్‌తక్‌లో జగ్‌దీప్ అనే వ్యక్తి హరిదీప్ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. యోగా గురువైన హరిదీప్.. హర్యానాలోని మస్త్‌నాథ్ యూనివర్సిటీలో యోగా బోధిస్తుంటాడు. అయితే, హరిదీప్.. జగదీప్ ఇంట్లో అద్దెకు ఉంటూ.. అతడి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం హరిదీప్‌కు తెలియడంతో ఆగ్రహంతో రగిలిపోయాడు. ఈ క్రమంలో హరిదీప్ తన స్నేహితులతో కలిసి జగ్‌దీప్‌ను కిడ్నాప్ చేశాడు. అనంతరం, హరిదీప్ బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. బోర్ వెల్ కోసం అని ముందుగానే కార్మికులకు చెప్పి ఏడు అడుగులు గొయ్యి తవ్వించాడు. ఇదిలా ఉండగా.. హరిదీప్ చనిపోయిన పది రోజుల తర్వాత అతడు కనిపించడం లేదంటూ పోలీసులు ఫిర్యాదు వచ్చింది. దీంతో, దర్యాప్తు చేపట్టిన పోలీసులకు వివాహేతర సంబంధం గురించి తెలిసింది. దీంతో, జగదీఫ్ కాల్ డేటా, రికార్డింగ్‌లను పరిశీలించిన తర్వాత అతని స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేపట్టగా హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ హత్య ఉదంతం గతేడాది డిసెంబర్‌లో చోటుచేసుకోగా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. హత్య జరిగిన మూడు నెలల తర్వాత మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం? కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ఇక, తాజాగా ఈ ఘటన బయటకు రావడంతో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.



# రాణా సంగపై వ్యాఖ్యలు..
# సమాజ్‌వాదీ ఎంపీ నివాసంపై కర్ణిసేన దాడి

**ఆగ్రా:** రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్జీలాల్ సుమన్ పై కర్ణిసేన కార్యకర్తలు కన్నెర్ర చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రాలో ఉన్న రామ్జీలాల్ నివాసంపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. కర్ణిసేన సభ్యులు బుల్డోజర్ తీసుకుని ఆయన నివాసానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీనికిముందు, రాణా సంగాపై ఎంపీ చేసిన వ్యాఖ్యలకు అభ్యంతరం తెలుపుతూ మధ్యప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కర్ణిసేన సభ్యులు నిరసనకు దిగారు. ఎంపీ ముఖానికి నలుపురంగు పూసి, చెప్పులతో కొట్టిన వ్యక్తికి రూ.5 లక్షలు రివార్డు ఇస్తామని కూడా కర్ణిసేన రాష్ట్ర విభాగం ప్రకటించింది. కాగా, భోపాల్‌లోని తులసీ నగర్ ప్రభుత్వ క్వార్టర్‌లో ఉన్న తమ పార్టీ కార్యాలయంపై నిరసనకారుల దాడిని ఎస్పీ మధ్యప్రదేశ్ యూనిట్ ఖండించింది. కార్యాలయం వెలుపల ఉన్న పార్టీ బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం చేసినట్టు చెప్పింది. టీటీ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి సుంధీర్ అర్జారియా మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కార్యకర్తలు దిష్టిబొమ్మను తగులబెట్టినట్టు చెప్పారు. బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం ఏమీ జరగలేదని, చిన్నపాటి నిరసన మాత్రమే తెలిపారని, కేసు ఏమీ పెట్టలేదని చెప్పారు. ఉదయం 7.15 గంటలకు నిరసనకారులు దాడికి పాల్పడినట్టు సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ప్రతినిధి యష్ భారతీయ తెలిపారు.



**రాణా సంగపై రామ్జీలాల్ సుమన్ ఏమన్నారు?**

ఈనెల 21న రాజ్యసభలో రామ్జీలాల్ సుమన్ మాట్లాడుతూ, రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగను 'దేశద్రోహి' అని విమర్శించారు. భారతీయ ముస్లింలు బాబర్‌ను ఆదర్శంగా భావించరని, అసలు ఇబ్రహీం లోడిని ఓడించడానికి బాబర్‌ను భారతదేశానికి ఆహ్వానించనది మేవార్ పాలకుడేనని అన్నారు. అలాంటి రాణా సంగను హిందువులు ఎందుకు విమర్శించరని ప్రశ్నించారు. ముస్లింలను బాబర్ వారసులని పిలిస్తే హిందువులు 'దేశద్రోహి' రాణా సంగ వారసులు అయి ఉండాలన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంస్థలు తీవ్ర నిరసన తెలిపాయి. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలను ఆ పార్టీ సుప్రీం అఖిలేష్ యాదవ్ సమర్థిస్తూ, చరిత్రలోని ఒక అంశాన్నే ఎంపీ ప్రస్తావించారని, చరిత్రను తామేమీ రాయలేదని అన్నారు.

## 'లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు'



**ఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదు. నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారని' ఎద్దేవా చేశారు. లోక్‌సభలో తన ప్రసంగంపై రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదని, కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదని అన్నారు. 'ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని ఆయన్ని అభ్యర్థించాను. కానీ అతను (స్పీకర్) పారిపోయాడు. ఇది సభను నడపడానికి మార్గం కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించడానికి అవకాశం ఇవ్వడమే ఈ సమావేశం ఉద్దేశ్యం. నేను లేచి నిలబడినప్పుడల్లా నాకు మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలని అనుకుంటున్నామో అది చెప్పాలి. అందుకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. అరె ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు కుట్ర జరుగుతోంది. ఆ రోజు కూడా అంతే ప్రధాని మోదీ కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి ప్రధాని మోదీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ నాకు అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. కానీ మమ్మల్ని మాట్లాడటానికి అనుమతించడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ



**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి ని ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

## అస్సలు భయపడడు..
## కునాల్ కామ్రాపై సంజయ్ రౌత్

**ముంబై:** అనుచిత వ్యాఖ్యల వివాదంలో చిక్కుకున్న స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ బాసటగా నిలిచారు. కామ్రా ఎలాంటి బెదిరింపులు భయపడే వ్యక్తికాదని అన్నారు. కామెడీ షోలో ఉప ముఖ్యమంత్రిని ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా కామ్రా పోల్చడంతో పాటు 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటలోని చరణాలను మహారాష్ట్ర రాజకీయాలకు అనుగుణంగా పేరడీ చేసి పాడటం వివాదానికి కారణమైంది. దీంతో హాబిటాట్ స్టూడియోపై శివసేన కార్యకర్తలు విరచుకుపడి ధ్వంసానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తనను చంపుతామంటూ సుమారు 500 బెదిరింపు కాల్స్ వచ్చినట్టు కామ్రా చెబుతున్నారు.



**ఆయన లొంగడు..**

ఈ వివాదంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ.. "కునాల్ కామ్రాను ఎవరు బెదిరిస్తున్నారో నాకు తెలియదు. కామ్రా చాలా ఏళ్లుగా నాకు తెలుసు. ఆయన బెదిరింపులకు భయపడే కళాకారుడు కాదు. ఆయన లొంగిపోయే ప్రసక్తే లేదు. తలవంచడం, భయపడటం కంటే ప్రాణాలివ్వడానికే ఇష్టపడతాడు. బెదిరింపులకు పాల్పడే వారు మాత్రం ఎల్లకాలం బెదిరిస్తూ పోలేరు"అని అన్నారు. వ్యక్తిగత దాడులకు పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలపై రౌత్ స్పందిస్తూ, జనం ఏది పడితే అది మాట్లడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదనే విషయంలో యోగితో తాను ఏకీభవిస్తానని అన్నారు. "అయినా కామ్రా ఏమన్నారు? ఆయన ఎవరి పేరునూ ప్రస్తావించ లేదు. మహారాష్ట్రలోని పరిస్థితులను హాస్య ధోరణిలో చెప్పారు. నేను కూడా తరచు కుమార్ విశ్వాస్, సురేంద్ర శర్మ కవిత్వాలు చదువుతాను. వాళ్ల రచనల్లోనూ సెటైర్ ఉంటుంది. కామ్రా వ్యాఖ్యల పేరుతో ఆస్తులను ధ్వంసం చేయడం మాత్రం మాత్రం సమర్ధనీయం కాదు" అని సంజయ్ రౌత్ అన్నారు. కామ్రా వివాదాస్పద వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను విచారణ అధికారి ముందుకు హాజరుకావాలని ముంబై పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. అయితే తనకు వారం రోజులుగా ఇవ్వాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. ఆ విజ్ఞప్తిని ముంబై పోలీసులు బుధవారంనాడు తోసిపుచ్చుతూ మరోసారి నోటీసులు ఇచ్చారు.

# మీ కథలు, మీ భావాలతో పనిలేదు

-మొదటిపేజీ తరువాయి

మీరు ఏమి చేశారో చెప్పండి. ఇక్కడ విజ్ఞాన ప్రదర్శనలు వద్దు. ఏం చేయబోతున్నారో చెప్పండి" అంటూ కలెక్టర్లకు చంద్రబాబు క్లాసు తీసుకున్నారు. కలెక్టర్ల సదస్సు చివరి రోజు బుధవారం జిల్లాల వారీగా సీఎం సమీక్షలు నిర్వహించారు. "ఏప్రిల్ నుంచి గ్రామాలకు సీనియర్ అధికారులు వెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు తదితర అంశాలపై అధ్యయనం చేయాలి. అసలు గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడమే సదస్సు ఉద్దేశం." అని చంద్రబాబు వివరించారు.

**సిద్ధాంతాలు చెప్పొద్దు.. ఏం చేశారో చెప్పండి**

వ్యవసాయ, ఉద్యానవన రంగాల్లో డ్రోన్ల వినియోగంపై కర్నూల్ కలెక్టర్ రంజిత్ భాషా చెప్తుండగా, ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. ఇక్కడ సిద్ధాంతాలు చెప్పొద్దు. ప్రాక్టికల్‌గా ఏం చేశారో చెప్పండి అని సూటిగా అడిగారు. "డ్రోన్ల వినియోగం గురించి చెప్పి ఏడాది కావొస్తోంది. ఒక్కరు కూడా చెప్పింది చేయకపోతే ఎలా ? మీరు రాజకీయనాయకుల కంటే మెరుగైన ఐఏఎస్ అనే స్థాయిలో ఉన్నారు. మీరు చెప్పింది చేయకపోతే ఎలా? మీ మెదడుకు పదును పెట్టండి. నాకు కథలు, మీ భావాలు వద్దు. రొటీన్ మీటింగులు వద్దు. నన్ను ఇంప్రెస్ చేయడానికి మాట్లాడుతున్నారు తప్ప ఫలితాలు సాధించేలా మాత్రం పని చేయడం లేదు." అని చంద్రబాబు అన్నారు.

**జిల్లా తలసరి ఆదాయం ఎంతో తెలుసా?**

"మీరు ఏం చేశారో చెప్పవద్దు. మీ బెస్ట్ ప్రాక్టీస్ ఉంటే చెప్పండి. ఉపన్యాసాలు వద్దు. మీ జిల్లా తలసరి ఆదాయం ఎంత." అని ఉమ్మడి గోదావరి జిల్లాల కలెక్టర్లను చంద్రబాబు ప్రశ్నించారు. "మీ తలసరి ఆదాయం తగ్గుతోంది. మీ ఐదు జిల్లాల్లో ఏలూరు బెస్ట్, నన్ను కన్విన్స్ చేయవద్దు. నా లెక్కలు నాకు ఉన్నాయి. మీ ఆలోచనలు, విధానం మారాలి. ప్రజల్లో సంతృప్తి రావాలి. మీరు ఇక్కడ ఏం నేర్చుకుంటున్నారు.? ఇక్కడకి వచ్చిన తర్వాత నేర్చుకుని వెళ్లాలి. సమస్య వాళ్లు చెబితే మంత్రులు పరిష్కారం చూపించాలి. బయో వేస్ట్‌పై ఒక్క కలెక్టర్ మాట్లాడలేదు."

**ఆ అధికారికి ఇంతకుమించిన పనేముంది?**

అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ అధికారి గిరీష సమావేశానికి రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇంతకంటే ముఖ్యమైన మీటింగులు ఏమున్నాయి ఆయనకు. సీఎస్ గారు ఆయన్ను పిలిచి మాట్లాడండి' అని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు పనిచేసే చోట నివాసం ఉండాలని, దీన్నొక పాలసీగా తీసుకురావాలని కోరారు.

**ఇష్టానుసారం విభజనతోనే జిల్లాల్లో సమస్యలు..**

కొత్త జిల్లాల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ...జిల్లాలను గతంలో ఇష్టానుసారంగా విభజించడం వల్లే సమస్యలు వస్తున్నాయని తెలిపారు. "అన్ని జిల్లాల్లో, శాఖల్లో క్రమబద్ధీకరణ చేపట్టాలి. ఉద్యోగ ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. కీలక నిర్ణయాలు తీసుకోవడానికి పాత జిల్లా హెడ్‌క్వార్టర్‌కు వెళ్లే పరిస్థితి ఉండకూడదు. ఏ జిల్లా నిర్ణయాలు ఆ జిల్లాలోనే తీసుకోవాలి. పెద్ద పోస్టులు ఖాళీగా ఉంటే తర్వాతి అధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పండి." అని చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు వేసవిని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాలపై శ్రద్ధ పెట్టాలన్నారు.

**ఆరోగ్యం, ఆదాయంపై దృష్టి పెట్టండి..**

"మీ ధ్యాస ప్రజల ఆదాయం, ఆరోగ్యంపై నిలపండి" అని చంద్రబాబు నిర్దేశించారు. చిత్తూరులో 3.50 లక్షల మంది రైతులుంటే, 15 వేల మంది ఆవులు లేనివారున్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. జోనల్ వారీగా స్కిల్ డెవల్‌పమెంట్ శిక్షణలు ఇస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. స్కిల్ డెవల్‌పమెంట్ దగ్గర నుంచి ఉద్యోగం వరకూ 175 జాబ్ మేళాలు పెట్టాలని, మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. కాగా, ఫ్రూట్ కవర్ ఇవ్వడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని, ఒక హెక్టార్‌కు 10 వేల కవర్లు ఇస్తున్నాని అన్నమయ్య కలెక్టరు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుంటూ.. రాయలసీమలో ఏఏ పంటల్లో ఇది అవసరం..ఖర్చు ఎంత అని ఆసక్తిగా ఆరా తీశారు.

**ఇలా అయితే ఎలా?**

నాలుగైదు జిల్లాల్లో ఉద్యానవన, పశుసంవర్ధక విభాగాలు ప్రైవేటు సంస్థలతో కలవడం, మార్కెట్‌కు అనుసంధానం



చేయాల్సి ఉండగా, ఆ పనిలో పురోగతి లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఉద్యానవన శాఖ కమిషనర్ ఏం చేస్తున్నారు? ఎంతమంది ఉన్నారు. అరటికి సరిగ్గా మార్కెటింగ్ చేయట్లేదు. ఇలా అయితే ఎలా? మీరు వేగంగా ముందుకు వెళ్లడం లేదు. అందుకే రేట్లు పడిపోతున్నాయి. స్థిరత్వం తీసుకురాలేకపోతున్నారు. కలెక్టర్లు కూడా అక్కడే విఫలమవుతున్నాయి. మార్కెట్ వాళ్లతో కలెక్టర్లు మాట్లాడాలి. కోల్డ్‌చైన్ లింక్ ఎంత ఉంది ? మీ దగ్గర ఏమైనా డేటా ఉందా ? రైతులు పంపిస్తున్నారు, అమ్ముతున్నారు అంతేనా ? ఉద్యానవన విభాగం ప్రొయాక్టివ్ కావాలి. ఉద్యానవన రంగంలో మనమే నెంబర్ 1. దీనిపై ప్రత్యేక హోం వర్క్ చేయాలి. రాష్ట్రంలో ఆక్వా రైతులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలి. ఆ ప్రక్రియ పూర్తి కాగానే ఆక్వాసాగుకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తాం." అని చంద్రబాబు నిర్దేశించారు.

**సత్యసాయి బాబా వందేళ్ల సంబరాలు చేస్తాం**

సత్యసాయి, అనంతపురం, కడప, నంద్యాల, కర్నూలు జోన్ గురించి సీఎం మాట్లాడుతూ..బెంగళూరు విమానాశ్రయం వల్ల సత్యసాయి, అనంతజిల్లాకు ఉపయోగకరంగా ఉందని, కియా వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని అన్నారు. "ఈ జోన్ లో సత్యసాయి జిల్లానే మెరుగ్గా ఉంది. రెండోస్థానంలో అనంతపురం ఉంది. సత్యసాయి, నంద్యాల మినహా మిగిలిన జిల్లాల్లో వృద్ధి బాగోలేదు. ఉద్యానవన పంటలే ఈ జిల్లాల బలం. వృద్ధికి అదే కారణం. ఈ జోన్‌లో చాలా మంచి అవకాశాలున్నాయి. సత్యసాయి బాబా 100 ఏళ్ల సంబరాలు (నూరో జయంతి) చేస్తాం. హంద్రీనీవా గేమ్‌చేంజర్ అవుతుంది. నంద్యాల మెడికల్ కాలేజీకి ఫండ్ టైఅప్ లేదు. ఆ పని పూర్తిచేసి వెంటనే ఆ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించండి. కడప ఉక్కుకర్మాగారం పనులు జిందాల్ కంపెనీ పూర్తి చేస్తుంది. కలెక్టర్ చొరవ తీసుకోవాలి." అని సీఎం కోరారు.

**మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు..**

ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో తలసరి ఆదాయంలో విశాఖ టాప్‌లో ఉన్నదని సీఎం అన్నారు. ఆరోస్థానంలో శ్రీకాకుళం ఉందని తెలిపారు." శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు. జిల్లా అభివృద్ధి కావడం లేదు. గిరిజన ప్రాంతాల కంటే కూడా దిగువన ఉంది. అక్కడ రాజకీయనాయకులు, అధికారులు కలిసి పనిచేయాలి. ఇరిగేషన్‌లో ఉత్తరాంధ్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలి. విశాఖలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఈ నెల్లోనే ప్రారంభిస్తాం. అక్కడ ఒక పోర్టు ప్రారంభిస్తున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**కుంకీ ఏనుగులు ఏవీ?**

కుంకీ ఏనుగులు ఇంకా ఎందుకు రాలేదని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. "రాష్ట్రంలో ఇప్పటికీ ఏనుగుల దాడులు జరుగుతూనే ఉన్నాయి. మా సొంత గ్రామంలో ఏనుగులు ఒక మనిషిని చంపేశాయి. ఎట్టిపరిస్థితుల్లో ఈ సమస్య పరిష్కారం కావాలి." అని స్పష్టం చేశారు. తిరుపతిలో మరికొన్ని పంచాయతీలను కలిపి మరో హబ్‌గా మార్చుతున్నామని, అనంత - హిందూపూర్ - కర్నూలు అభివృద్ధి చేసి అనంతపురం హబ్‌గా చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాకు ఏం చేయాలో ఆలోచించాలని కలెక్టర్లను కోరారు. "కలెక్టర్లు ఎక్కడ కూడా టవర్ల అనుమతులకు ఆలస్యం చేయకూడదు. గతంలో టవర్స్ పెట్టాలంటే ప్రభుత్వ భవనాలు ఇచ్చాం. టవర్స్‌ను ప్రమోట్ చేయాలి. ఇది అందరికీ క్లియర్‌గా చెప్తున్నాం. " అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, వాకింగ్ కూలర్స్‌ను తక్కువ ధరలో కొనుగోలు చేసి రైతు బజార్‌లో పెడుతున్నామని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ సీఎంకు వివరించారు.

**హోటళ్లు పెంచండి..**

తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిపాదించిన ముఖ్యమైన సెంటర్లల్లో ఐదు వేల రూములు, మిగిలిన నగరాల్లో 2500 హొటల్ రూములు ఉండాలని ఆదేశించారు. రాజమండ్రి పుష్కరాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలనీ, ఇప్పటి నుంచే ఏర్పాట్లు పర్యవేక్షణ, ప్లానింగ్ చేయాలని కోరారు. సీఎం ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు.. ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజులను పుష్కరాల ప్రత్యేక అధికారులుగా నియమించారు.

**పొదుప సొమ్ము టచ్ చేయొద్దు!**

సహకార శాఖ కార్యదర్శిగా ఉన్న అహ్మద్‌బాబు ఆ రంగంలోని బ్యాంకులను కంప్యూటరైజ్ చేశారని, అద్భుతమైన వర్క్ చేశారని సీనియర్ ఐఏఎస్ రాజశేఖర్ పొగడ్తలు కురిపించారు. ప్రైవేటు, కమర్షియల్ బ్యాంకుల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల పొదుపు సొమ్ము రూ.24వేల కోట్లను సహకార బ్యాంకులకు మార్చాలని, అలాగైతే బ్యాంకులు స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తాయని ప్రతిపాదించారు. సీఎం చంద్రబాబు ఇందులో ఏదో అంతరార్థం ఉన్నట్లు భావించినట్లున్నారు. అప్పటికప్పుడు ఆ ప్రతిపాదనను తోసిపుచ్చారు. "పొదుపు సొమ్ము 30 ఏళ్ల కష్టం. దీనిని సహకార బ్యాంకుల్లో పెట్టాలన్న ఆలోచనలు మంచివికావు. పొదుపు సొమ్మును టచ్ చేయవద్దు. తిరుమలలో వేల కోట్లు ఉన్నాయని, వాటిని రాష్ట్ర అభివృద్ధికి వాడుకోవచ్చని కూడా కొందరు చెబుతారు. ఆ అప్పు తర్వాత తీర్చాలి కదా. ఆ డబ్బును వాడుకుంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. పొదుపు సొమ్మును టచ్‌చేయడానికి వీల్లేదు" అని సీఎం స్పష్టంగా చెప్పారు.

**హామీలు వద్దు... చేతలు కావాలి!**

విజయనగరం జిల్లాలో ఆర్థికాభివృద్ధిని పెంచుతామని, జిల్లా నుంచి ఆదాయాన్ని తీసుకొస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. సీఎం స్పందిస్తూ... "మీ హామీలు నాకు వద్దు తల్లీ. నాకు ముడిపదార్థంలాంటి మెటీరియల్ ఇస్తున్నారు. అందులో ఫలితాలు కనిపించడం లేదు. ఇప్పటికే 9 నెలల సమయం గడిచి పోయింది. మీ ప్రోగ్రెస్ లెక్కలు ఇక్కడున్నాయి. ఏదైనా చేతల్లో చూపించండి" అని సూటిగా, స్పష్టంగా చెప్పారు.

**కేబినెట్ నిర్ణయం తీసుకున్నా అంతేనా?**

విశాఖలో పంచ గ్రామాల సమస్యను పరిష్కరిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నా ఇంకా అమల్లోకి ఎందుకు రాలేదని విశాఖ కలెక్టర్‌ను సీఎం ప్రశ్నించారు. సంబంధిత ఫైలు న్యాయశాఖ, ఏజీ పరిశీలనలో ఉందని బదులిచ్చారు. దీనిపై న్యాయశాఖ కార్యదర్శిని సీఎం ప్రశ్నించారు. "ఒకసారి మంత్రివర్గం నిర్ణయం తీసుకుందంటే దాని అమలుకు అన్ని శాఖలు చకచకా పనిచేయాలి. పెండింగ్ ఎందుకు పెట్టారు? ప్రతీదశలో మేం ఫోన్‌చేసి ఫలానా ఫైలు ఏమైందని అడగాలా? ఫైల్ కిందకు పైకి తిరిగితే పనైనట్లా? ఇలాంటివి సత్వరమే అమల్లోకి వచ్చేలా సీఎస్ విధాన నిర్ణయం తీసుకురావాలి. ఈ విషయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఏం చేస్తున్నారు?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం

-మొదటిపేజీ తరువాయి

నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు.

**పట్టణ ప్రాంతాల్లో..**

పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాదేండ్ల అన్నారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

**ప్రతి ఏడాది**

ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై (01), ఆగష్టు %-%నవంబర్ (01), డిసెంబర్ %-%మార్చి (01) నెలల మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చునని, ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు.

**ఎలా పొందవచ్చంటే..**

రేషన్‌కార్డు ఉన్న గ్యాస్ వినియోగదారులంతా ఫ్రీ గ్యాస్? సిలిండర్ పొందేందుకు అర్హత ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబర్ లింక్ అయ్యాయో లేదో చూసుకోవాలి. బ్యాంకు అకౌంట్ యాక్టివ్‌లో లేకపోతే వెంటనే పునరుద్ధరించుకోవాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్కీమ్ ప్రారంభం నుంచి అధికార యంత్రాంగం మండలాల వారీగా లబ్ధిదారులను చాలా వరకు అప్రమత్తం చేయడంతో ఎక్కువ శాతం మంది ఇప్పటికే లబ్ధి పొందారు. ఫ్రీ గ్యాస్ సిలిండర్ తీసుకున్న వారికి నిర్ణీత వ్యవధిలో సొమ్ము వారి బ్యాంక్? అకౌంట్?లో జమ అవుతుంది. పలువురికి సాంకేతిక కారణాలతో డబ్బులు అకౌంట్?లో పడలేదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలి ఫ్రీ గ్యాస్ సిలిండరు పొందని వారు ఉంటే వెంటనే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

-మొదటిపేజీ తరువాయి

హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## స్వరూపానందకు వారం రోజులు గడువు

**విశాఖపట్టణం :** విశాఖ శ్రీ శారదా పీఠం వ్యవహారం ఎంతవరకు వచ్చింది? కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వరూపానంద స్వామి కనిపించడం మానేశారా? స్వామి కబ్జాల వ్యవహారం బయటకు వస్తోందా? బయటకు రావడం కంటే సైలెంట్‌గా ఉండడమే బెటరని అంచనాకు వచ్చారా? మరి జీవీఎంసీ నోటీసులకు స్పందన లేకుంటే కూల్చివేతలు ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.వైసీపీ రూలింగ్‌లో రాజభోగం అనుభవించిన వారిలో శ్రీ శారదా పీఠం స్వరూపానంద స్వామి ఒకరు. భక్తుల మాట కాసేపు పక్కనబెడితే ఆయన ఆశీర్వాదం కోసం రాజకీయ నేతలు, అధికారులు తెగ తిరిగేవారు. అయినా స్వామి జగన్, కొందరు మంత్రులకు మాత్రమే కనిపించేవారు. ఆ తర్వాత ప్రత్యేకంగా కొందరితో మాత్రమే మాట్లాడేవారు.వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను ఆక్రమించుకున్నారని స్వామిపై ఆరోపణలు లేకపోలేదు. దీనికితోడు స్వామికి ప్రత్యేకంగా భద్రత సైతం ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు బాగా పరిపాలన చేస్తారంటూ రెండు ముక్కలు మాట్లాడారు. ధనుర్మాసం పూజలంటూ బయటకు వెళ్తానన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో సెటిలవుతానని చెప్పుకొచ్చారు.చివరకు స్వామి పత్తా లేకుండా పోయారు. ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలీదు. స్వామి కోసం చాలామంది భక్తులు ఎదురు చూస్తున్నారు. స్వామి ఆశీర్వాదం తీసుకుంటే మంచి జరుగుతుందని కొందరు నమ్ముతారు. కూటమి వచ్చాక ఆయన భద్రతను పూర్తిగా తొలగించింది. ఇప్పుడు స్వామి కూడబెట్టిన ఆస్తులపై దృష్టిపెట్టింది.తాజాగా విశాఖ శ్రీ శారదా పీఠానికి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ నోటీసులు ఇచ్చారు. రెవెన్యూ అధికారుల సర్వేలో 22 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినట్లు గుర్తించారు. అందులో శాశ్వత కట్టడాలు నిర్మించారు. వాటిని వారంలోగా తొలగించాలని నోటీసులో ప్రస్తావించారు అధికారులు. లేకుంటే తామే కూల్చివేస్తామని మఠం మేనేజర్‌కి వాటిని అందజేశారు.తొలగింపుకు అయ్యే ఖర్చు శారదాపీఠం నుంచే వసూలు చేస్తామన్నారు. చిన ముషిడివాడలో శ్రీశారదా పీఠం ఉంది. అందులో దాదాపు 22 సెంట్ల భూమి ప్రభుత్వ స్థలం ఉంది. అందులో 203 చదరపు గజాల స్వయం జ్యోతి మండపం ఉంది. 13 గజాల స్థలం సర్వే సంఖ్య 90లో ఉంది. మిగిలిన స్థలం సర్వే సంఖ్య 91/9లో వుడా లేఅవుట్‌కి సంబంధించిన ఓపెన్ స్పేస్‌లో ఉంది.190 చదరపు గజాల ప్రాంతంలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, వుడాకి సంబంధించి ఓపెన్ స్పేస్ ఉంది. ఓవరాల్‌గా చూస్తే శారదా పీఠంలో 9 శాశ్వత కట్టడాలు ఉన్నాయి. అందులో కొంత ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వం నోటీసులపై స్వామి నుంచి ఎలాంటి రియాక్షన్ లేదు. రేపో మాపో స్వరూపానందకు సంబంధించి ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# పాస్టర్ ప్రవీణ్ హత్యా.. ప్రమాదమా

**రాజమండ్రి :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. క్రైస్తవ మత ప్రచారకుడిగా, బోధకుడుగా ఆయన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా సుపరిచితుడు. అలాంటి వ్యక్తి సడన్ గా చనిపోయారనే వార్త క్రైస్తవ సమాజం నమ్మలేకపోతోంది. అదే సమయంలో ఆయనది అనుమానాస్పద మృతిగా తేలడం ఇక్కడ సంచలనంగా మారింది.ప్రవీణ్ పగడాల విజయవాడనుంచి రాజమండ్రి వెళ్లి, రాజమండ్రి నుంచి రాజానగరం వెళ్లేటప్పుడు బుల్లెట్ పై వెళ్తూ రోడ్డుపక్కన చనిపోయి పడి ఉన్నారు. స్థానికులు కొందరు ఆవైపుగా వెళ్తూ ఆయన మృతదేహాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన డెడ్ బాడీ చూసినవారు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆయన్ని ఎవరో చంపి పడివేసి ఉంటారని ఆరోపణలు వినపడుతున్నాయి. ఆయన మృతదేహంపై గాయాలున్నాయని, పెదాలపై కూడా గాయాలున్నాయని, రాడ్డుతో కొట్టినట్టు గాయాలు కనపడుతున్నాయని అంటున్నారు. ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించగా అక్కడ క్రైస్తవ సోదరులు ధర్నా చేపట్టారు.ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన అభిమానులు, క్రైస్తవులు రాజమండ్రిలో ధర్నా చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మతోన్మాదులు ఆయన్ని చంపి ఉంటారని వారు అంటున్నారు. గంటలతరబడి రోడ్డుపై ఆందోళన చేస్తున్నా.. తమని ఎవరూ పట్టించుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వెంటనే స్పందించాలని కోరారు. గతంలో ఆయన్ను చాలామంది బెదిరించేవారని, ఆయనపై దాడి చేస్తామని కూడా హెచ్చరించారని అంటున్నారు. ఇటీవల ప్రవీణ్ పగడాల కూడా తనపై దాడి జరిగే అవకాశం ఉందని అనుమానించారని, దానిపై ఆయనే ఒక వీడియో పోస్ట్ చేశారని చెబుతున్నారు. తనకు ప్రాణ భయం ఉందని ప్రవీణ్ పగడాల చెప్పినా కూడా పోలీసులు ఆయనకు రక్షణ కల్పించలేకపోయారని క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపుతోంది. రాజమండ్రి దివాన్ చెరువు - కొంతమూరు జాతీయ రహదారిపై ప్రవీణ్ పగడాల మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. పక్కనే బైక్ ఉండటంతో బైక్ ప్రమాదంలో ప్రవీణ్ పగడాల చనిపోయినట్లు తొలుత భావించారు. అయితే ప్రవీణ్ పగడాల శరీరంపై గాయాలు కనిపించాయంటూ.. ఆయన అనుచరులు ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల.. రాజమండ్రికి ఎందుకు వెళ్లారనేదీ తెలియడం లేదు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి బైక్ మీద వెళ్తున్నారంటూ కొన్ని వార్తలు వస్తున్నాయి.బైక్ మీద వెళ్తున్న సమయంలో వెనుక నుంచి ఢీకొట్టి, దాడి చేసి ఉంటారంటూ ప్రవీణ్



పగడాల సన్నిహితులు, అనుచరులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ పగడాల ఒంటిపై గాయాలు ఉండటంతో సమగ్ర విచారణ జరపాలని స్నేహితులు, అనుచరులు, కొంతమంది పాస్టర్లు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పోలీసులు కూడా పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై దర్యాప్తు జరుపుతున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఘటనాస్థలికి వరకూ మొత్తం సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ మరణంపై వస్తున్న అనుమానాలపై విచారణ చేయాలని టీడీపీ నేత, మహాసేన రాజేష్ సైతం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ప్రవీణ్ పగడాల క్రైస్తవ మత బోధకుడిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనుచరుల్ని సంపాదించుకున్నారు. కడప జిల్లాతో ఆయనకు అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లో నివశిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోధనకోసం ఆయ అప్పుడప్పుడు వివిధ ప్రాంతాలకు వస్తుంటారు. ఈ క్రమంలో రాజమండ్రి వద్ద కార్యక్రమాలకు వచ్చిన ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు తెలుస్తోంది.ప్రవీణ్ పగడాల మృతిపై పలువురు క్రైస్తవ మత ప్రచారకులుగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఒకప్పటి సినీ హీరో, ప్రస్తుతం మత ప్రచారకుడిగా ఉన్న రాజా కూడా ప్రవీణ్ పగడాల మృతిపై స్పందించారు. ఆయన ఒక వీడియో విడుదల చేశారు. ప్రవీణ్ మృతి బాధాకరం అని అన్నారు. ఆయన లేని లోటు తీరదని, భౌతికంగా మాత్రమే ఆయన క్రైస్తవ సమాజానికి దూరమయ్యారని చెప్పారు. ఆయన కుటుంబం కోసం ప్రార్థన చేయాలంటూ పిలుపునిచ్చారు.ప్రవీణ్ పగడాల మరణంపై పోలీసులు ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. ఆయన డెడ్ బాడీని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్ కోసం తరలించారు. ఈ విషయంలో పోలీసుల నుంచి ప్రకటన విడుదలైతే దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. అప్పటి వరకు ప్రవీణ్ పగడాల మృతిని ప్రమాదంగా ధృవీకరించలేం, అదే సమయంలో అది హత్య అనేది కూడా నిర్ధారించలేని పరిస్థితి.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నూతన బిజెపి భవనం ప్రారంభోత్సవం





స్వర్ణసాగరం, సూళ్లూరుపేట/తడ మార్చ్ 26 :

తడ మండలంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం భవనాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజ రెడ్డి జన్మదినం సందర్భంగా బిజెపి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన,సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి సంక్షేమంలో ఎంతో పురోగతి సాధించామని,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.పై కార్యక్రమంలో జిల్లా ఫ్లోర్ కమిటీ సభ్యులు ఆరణి విజయభాస్కర్ రెడ్డి,నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ ఆదినారాయణ రెడ్డి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, తడ మండల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టిగా కేవీబి పురం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

**ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే ఆదిమూలం**

**బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ**

స్వర్ణసాగరం కేవిబిపురం:

ఐకమత్యంతో సమిష్టిగా కేవీబీ పురం మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు, నాగలాపురం మండలాలలో పర్యటించారు. ఉదయం 10 గంటలకు పిచ్చటూరు టీచర్స్ కాలనీకి చేరుకొని పది రోజుల క్రితం మరణించిన యువకుడు ఈశ్వర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి కేవీబి పురం ఎంపీడీఓ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విభేదాలు మాని, అభివృద్ధికి సహకరించాలని నేతలను, ప్రజా ప్రతినిధులను కోరారు. అలాగే మన చంద్రన్న ప్రభుత్వం అమలు చేయనున్న సొంత ఇల్లు లేని పేదలకు 3 సెంట్లు ఇంటి పట్టాల పంపిణీ, పక్కా ఇళ్లు నిర్మాణం, కొత్త రేషన్ కార్డు, కొత్త ఫించను పంపిణీ పథకాలను కుల,మత, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. తద్వారా ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు తేవాలని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ అయ్యే విధంగా స్థానిక నేతలు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలకు అధికారులు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి వగత్తూరు చేరుకొని ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ మాతృమూర్తి జయలక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించారు. అనంతరం సురేష్ ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, కూటమి జనసేన మండల కార్యదర్శి సతీష్,విజయ్ కుమార్ రాజేష్, విజయ్,పాపయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పూతలపట్టు పంచాయతీకి 22 .49.000 ఆదాయం



పూతలపట్టు స్వర్ణసాగరం మార్చి 26

స్థానిక పూతలపట్టు గ్రామపంచాయతీకి 22 లక్షల 49 వేల రూపాయలు ఆదాయం ఈసారి అధికంగా రావడం జరిగింది. ఇందులో 11 రూములు గాను 7.9 8000 సంత వేలం పాట 14 లక్షల 51వేల రూపాయలు ఆదాయం రావడం జరిగింది ఈ సంత వేలం పాట పంచాయతీ కార్యాలయం నందు పూతలపట్టు సర్పంచ్ మాసులమని పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో పంచాయతీకి సంబంధించిన వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ మాట్లాడుతూ ఈ ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో పూతలపాడు గ్రామపంచాయతీ సంబంధించిన గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు బైక్ డీ వ్యక్తికి గాయాలు





కోట స్వర్ణసాగరం మార్చి 26

కోట మండలం కోటాలోని ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద కొక్కుపాడు నుండి కోటకు వస్తున్నా విశ్వనాధపురం గ్రామానికి చెందిన విమలాకర్ రెడ్డి ని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ తల్లీ జాతరకి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సూలూరుపేట డిపో బస్సు డీ కొట్టింది.ఈ ప్రమాదంలో విమలాకర్ రెడ్డి కి తీవ్ర గాయలు అయ్యాయి.క్షత గాత్రుడిని చికిత్స నిమిత్తం కోట ప్రభుత్వా ఆసుపత్రి కి తరలించారు. స్థానికుల కదనం ప్రకారం ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతి వేగం వలనే ఈ ప్రమాదం చోటుచేసింది అని తెలిపారు.స్థానికులు వెంటనే కోట పోలీసులకి సమాచారం ఇవ్వడంతో కోట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# నాటు సారా రహిత సమాజ ఆవిష్కరణే ముఖ్య లక్ష్యం

గుడిపాల స్వర్ణ సాగరం మార్చి 26



గుడిపాల నాటు సారా మాదకద్రవ్యాల రహిత సమాజ ఆవిష్కరణే ముఖ్య లక్ష్యమని తహసిల్దార్ జయంతి అన్నారు బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చిత్తపార గ్రామంలో నాటు సారా తయారీ విక్రయాలు నాటు తాగడం వలన కలిగే దుష్ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ జయంతి మాట్లాడుతూ నాటు సారా వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రజలు నాటు సారా తయారిని పూర్తిగా మానుకొని జీవనం సాగించాలన్నారు నాటు సారాను పూర్తిగా మానుకుంటే ప్రభుత్వమే వారికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు ఎవరైనా నాటు సారా తయారు చేసినట్లయితే సమాచారం అందించాలన్నారు కార్యక్రమంలో ఆర్ఐ రమా సాయి విఆర్ఓ కుమార్ ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు

# కోట పట్టణ యువత ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ తల్లీ భక్తులకు అంబలి పంపిణి



కోట స్వర్ణసాగరం మార్చి 26

కోట మండలం కోట పట్టణ యువత ఆధ్వర్యంలో తూర్పు కనుపూరు శ్రీశ్రీ ముత్యాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనానికి వెళ్లే వేల మంది భక్తులకు చల్లటి మజ్జిగ,రాగి అంబలి పంపిణి చేశారు.ఈ సందర్భంగా కోట పట్టణ యువత మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే ఈ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ తల్లీ జాతరకి ఇతర రాష్టాల నుండి తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ మిత్రుల సహాకారం తో అంబలి,మజ్జిగ పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోఓడూరు రాజశేఖర్, నరేష్ రెడ్డి,నవీన్,రంజిత్, ఇల్లాపు శ్రీనివాసులు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం ఎస్సై గా ప్రసాద్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 25

బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా టి ప్రసాద్ బుధువారం పదవి బాధ్యతలు చేపట్టారు ఎస్సై ప్రసాద్ చిత్తూరు టూ టౌన్ నుండి బంగారుపాళ్యం ఎస్సైగా బదిలీ అయ్యారు

# కనిగిరి మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మడతల కస్తూరి రెడ్డికి ఘన సన్మానం



కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 26

వైసీపీ కుటుంబ సభ్యులము అందరం కలిసికట్టుగా వైసీపీ పార్టీ బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో మంచి మెజార్టీ వచ్చేలా కృషి చేద్దామనిజడ్పీటీసీ,కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి అన్నారు.బుధవారం వైసీపీ పార్టీ కార్యాలయంలో కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి ని వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య నాయకులు ఘనంగా శాలువాతో సత్కారంచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిపాలన చేయటంలో విఫలం మైనదని, రాష్ట్రములో ఉన్నా ప్రజా సమస్యలు పక్కన పెట్టి వైసీపీని విమర్శలు చేయటమే పనిగా వ్యవహరిస్తురన్నారన్నారు.నియోజకవర్గంలోని వైసీపీ కుటుంబ సభ్యులము అందరం కలిసికట్టుగా ముందుకు సాగి పార్టీ బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చేలా కృషి చేద్దామన్నారు. కనిగిరి మండల పార్టీ అధ్యక్షులుగా అవకాశం కలిపించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు,కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, రాచపూడి మాణిక్యాల రావు,తమ్మినేని సుజాత,లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి,గాలిబోయిన ధనంజయ్,వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, గూడూరి అబ్రహం లింకన్,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పోలక సిద్ధారెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి,వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**తాడేపల్లి లోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో**

**మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని**

# కలిసిన ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 26



తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముస్లిమ్ ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వసీమ్ బేగ్ జగన్మోహన్ రెడ్డి తో ఏదైతే 44 సవరణలతో వక్ఫ సవరణ బిల్లు బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశపెట్టనుంది. అయితే దీన్ని 3 కోట్ల మంది ముస్లింలు దేశ వ్యాప్తంగా వ్యతిరేకంచిన కూడా జెపీసీ కమిటీ ఏ మాత్రం పట్టించుకోకుండా ఆ యొక్క వక్ఫ సవరణ బిల్లును ఆమోదించడానికి ముస్లిం సమాజం మొత్తము తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అయితే ఈ బిల్లు పార్లమెంటు లో ప్రవేశపెట్టినపుడు మీ పార్టీ యొక్క ఎంపీ లతో ఈ బిల్లును వ్యతిరేకంగా ఓటు వేయించాలి అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ కోరారు. దీన్ని సానుకూలంగా స్పందించిన జగన్మోహన్ రెడ్డి ఖచ్చితంగా ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వెయిస్తానని మాట ఇచ్చారని తెలిపారు.

# కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ నియామకం

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట మార్చ్ 26 :



ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వై యస్ షర్మిళ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతనలో నూతన తిరుపతి జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ గా నియమించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన తుమ్మ ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు,అంతేకాక న్యాయపరమైన అంశాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.తుమ్మ ప్రేమ్ కుమార్ తన అనుభవాన్ని ఉపయోగించి,పార్టీకి మరింత ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీకి న్యాయపరమైన సేవలు అందించేందుకు,చట్టపరంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని తుమ్మ ప్రేమ్ కుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



**నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 26:**

నాగలాపురం మండలం బీరకుప్పం గ్రామస్తులు సారథి (17),ఉదయ్ (17) యువకులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతి ఎలైట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం బుధవారం మధ్యాహ్నం తిరుపతి ఎలైట్ హాస్పిటల్ కు చేరుకొని సారధి,ఉదయ్ లను పరామర్శించారు.గాయపడిన యువకులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సారధి,ఉదయ్ లు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# నేడు పళ్ళికొండేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు

**నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 26:**



నాగలాపురం మండలం సురుటు పల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగాబాసిల్లుతున్న శ్రీ సర్వ మంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం ప్రదోష పూజలు జరుగుతాయని ఆలయ కార్య నిర్వాహణ అధికారి లత తెలిపారు.ఈ సందర్భంగా ఈఓ లత మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రదోష మండపంనందు నందీశ్వరునికి,వాల్మీకీశ్వర స్వామికి, మరకదాంబికై అమ్మవారికి ఏక కాలంలో విశేష అలంకారాలు,అభిషేకాలు, మహాహారతి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ప్రదోష పూజలో పాల్గొనదలచిన భక్తులు రూ.500 చెల్లించి రసీదు పొంది పాల్గొన వలసినదిగా కోరారు.

# పంచాయతీలో షాపింగ్ కాంప్లెక్స్ బహిరంగ వేలం



**నాగలాపురం -స్వర్ణ సాగరం మార్చి 26**

: నాగలాపురం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధా చిన్న దోరై అధ్యక్షతన, డిఎల్పిఓ ప్రభు రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ఎంపీడీవో వెంకటరత్నమ్మ పాల్గొన్నారు.అనంతరం బుధవారం ఉదయం 11 గంటలకు వేలంపాట స్థానిక ప్రజలు సమక్షంలో నిర్వహించగా స్థానికులు పోటాపోటీగా పాల్గొని వారపు సంత వేలం అలిగేషన్ రు 1,27,000 లు అధిక పాట పాడి స్వాధీనం చేసుకున్నాడు,ప్రైవేటు బస్టాండ్ కు సెల్వరాజ్ రు 1,53,000 లు అధిక వేలం పాట పాడి స్వాధీనం చేసుకున్నాడు,జంతువదశాలను ఎస్.యం.శంకర్ రు 47,000 లకు వేలం పాటలో స్వాధీనం చేసుకున్నాడు. పంచాయతీకి ఆదాయం తెచ్చిపెట్టే షాపింగ్ రూమ్ లను వివిధ వ్యాపార వర్గాల వ్యాపారస్తులు వేలం పాటలో పాల్గొని షాపింగ్ రూములను కైవాసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ చంద్ర, పంచాయతీ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వి.కోటలో29న విశ్వావసు ఉగాది వేడుకలు

**వి.కోట స్వర్ణ సాగరం మార్చి 26:-**



చిత్తూరు జిల్లా వి.కోట మండలంఈనెల 29న విశ్వావసు తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ తెలుగు రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పసపల హరికృష్ణా రెడ్డి, డాక్టర్ వి. రఘుపతి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తెలుగు కవులు ఈ ఉగాది వేడుకల్లో పాల్గొనాలని, పాల్గొనదలచిన కవులు కవయిత్రులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉగాది వేడుకలు రాగ శ్రీ దివ్యజ్ఞాన పాఠశాల ఆవరణలో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా పదిమంది అభ్యుదయ ఆదర్శ రైతులను కూడా ఘనంగా సన్మానిస్తున్నట్లు వారు తెలియజేశారు .ఈ వేడుకల సందర్భంగా పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి సేవనం, కవి సమ్మేళనం, కవులకు ఘన సన్మానం ఉంటాయని వారు తెలిపారు .వివరాలకు పసపల హరికృష్ణ 9441911161 రఘుపతి 8328642033 నెంబర్లను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహిళలకు " సుచి" అందిస్తున్న సేవలు అభినందనీయం






**యాదమరి: స్వర్ణ సాగరం మార్చ్ 26**

మహిళలు ఆర్థికంగా ఎదగటానికి తమ వంతగా చేస్తున్న సుచి స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి అన్నారు.బుదవారం మండల పరిది జొడిచింతలలో సంస్థ అధినేతలు పాల్ విజయకుమార్,గ్లోరి విజయకుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమెతో పాటూ మండల వైద్యాధికారిని సురేఖ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని చెప్పారు.నేటి కంప్యూటర్ యుగంలో " అతివల" శక్తి ఖండాంతరాలు దాటి తమ వైభవాన్ని చాటుతున్నాయని చెప్పారు.సంస్థ అధినేతలు పాల్ విజయకుమార్, గ్లోరి విజయకుమార్ లు మాట్లాడుతూ మహిళలు సాంఘీక,ఆర్థిక,ఆరోగ్య, విద్య లో అభివృద్ధి సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నదే తమ సంస్థ అధ్యాయమని చెప్పారు.ఈ కార్యక్రమానికి మండల మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి సంస్థ సిబ్బందులు శాంసన్,ధనలక్ష్మి,చిన్నయ్య,జాకబ్,వరదరాజులు,మని,శశికుమార్,మహిళలు పాల్గొన్నారు.

# పోషక ఆహార లోపాన్ని అధిగమిద్దాం





**సిడిపిఓ నిర్మల**

**పూతలపట్టు స్వర్ణసాగరం మార్చి 26**

నవచేతన్ ఆధార్ శీలా కార్యక్రమం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని అధిగమించడానికి అంగన్వాడి కార్యకర్తలు చర్యలు చేపట్టాలని సిడిపిఓ సూచించారు. బుధవారం ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పోషన్ బి పడాఓ బి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆధార్ శీలా ద్వారా 25 రోజులు పోషకాహారం అందే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విటమిన్ ఏ ఐరన్ విటమిన్ డి అయోడిన్ లోపం తగ్గించడానికి ఆకుకూరలో వాడడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని ఉంటారని పుట్టిన బిడ్డకు కూడా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన అంగన్వాడి వర్కర్లకి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు భారతి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవోదయ లో ఎంపికైన ఆరుగురు కె టి సి విద్యార్థుల ప్రభంజనం



**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 26**

జనవరి 18 న జరిగి నిన్న విడుదల చేసిన 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో కె టి సి స్టడీ సర్కిల్ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారని కె టి సి స్టడీ సర్కిల్ చైర్మన్ డా!! కె టి సి పాపారాయుడు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ విద్యా సంవత్సరం కూడా మొదటి విడత లో 6 సీట్లు ( ఉమ, భవ్య, నబీషా, ప్రతాప్, భరత్, నాగతేజ) సాధించారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి 3,4, 5వ తరగతి విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ సివిల్స్, నవోదయ, సైనిక్, ఐ ఐ టి మరియు నీట్ ఫౌండేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె టి సి స్టడీ సర్కిల్ చైర్మన్ డా!! కె టి సి పాపారాయుడు, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, తల్లి దండ్రులు మరియు తదితరులు విద్యార్థులను అభినందించారు.

# సోమిరెడ్డిని సన్మానించిన వేలూరు



**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 26.**

సర్వేపల్లి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని బుధవారం కె.ఆర్ ట్రస్ట్ అధినేత, టిడిపి యువనేత వేలూరు కళ్యాణ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సోమిరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని నెల్లూరులోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలలో శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాల దేవుని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటా




**-వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 26**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా సమన్వయంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో కనిగిరి కొండపై వైయస్ఆర్సీపీ జెండాను ఎగురవేసి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కనిగిరి పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు,జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అధ్యక్షతన పార్టీ మండల కమిటీ ఎంపిక సందర్భంగా నాయకులు కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముందుగా కనిగిరి మండల అధ్యక్షులుగా నియమితులైన మడతల కస్తూరిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ, పూలదండతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుజిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసే ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు అధికార పార్టీ నుండి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పై పోరాడటానికి నేను ఎల్లవేళలా సిద్ధంగా మీకు అందుబాటులో ఉంటాను, అలాగే అధిష్టానం దృష్టికి కూడా తీసుకొని వెళ్తానని సూచించారు. కూటమి ప్రభుత్వం ఈ 9 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసినందని,వీటిని ప్రశ్నించిన వారిని బయపెడుతూ వైసీపీ నాయకులను, కార్యకర్తలను, సోషల్ మీడియా సైనికులను అక్రమ అరెస్ట్ లు చేసి వేదిస్తున్నరన్నారు. వైసీపీ పార్టీ పార్టీలకు,కులాలకు అతీతంగా అందరికీ సంక్షేమం,విద్యా,ఆరోగ్యం అందించిన ఘనత దేశంలో మన అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మడతల కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, రాచపూడి మాణిక్యాల రావు,తమ్మినేని సుజాత,లక్కీరెడ్డి తిరుపతిరెడ్డి,గాలిబోయిన ధనంజయ్,వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, గూడూరి అబ్రహం లింకన్,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి,దాసరి మురళి,చింతం శ్రీనివాసులు, మూలే గోపాల్ రెడ్డి,దమ్ము వెంకటయ్య, నాగమణి, కోటమ్మ,పోతూ రమణారెడ్డి, దంతులూరి కరుణాకర్,మూలే మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, యర్రబల్లి దేవరాజు,పరిసపోగు దేవసహాయం,రమేష్ రెడ్డి,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ లిటరసీ అండ్ సైబర్ క్రైమ్ సెక్యూరిటీపై అవగాహన

**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 26**

రేణిగుంట మండలం ఆర్ మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని ఎంసీఏ విభాగం మరియు ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ లిటరసీ అండ్ సైబర్ క్రైమ్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సుకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లోని సిఎం అండ్ సిఎస్, ఎంసీఏ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పివి నరసయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ప్రస్తుత ఆధునిక సమాజంలో ఎలక్ట్రానిక్ డివైసెస్ వచ్చాయి వాటిలో ముఖ్యంగా మొబైల్ ఫోన్, ట్యాబ్, లాప్ టాప్ వీటిల్లో ఎక్కువగా మన తల్లిదండ్రులు పిల్లలు ఎక్కువగా ఉపయోగిస్తామని, ఈ ఉపయోగించే క్రమంలో కొన్ని ఉపయోగాలతో పాటు అనేక నష్టాలు ఉన్నాయని దీనిపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దీనినే డిజిటల్ లిటరసీ అంటారని వివిధ రకాలైన లింకులు పైన క్లిక్ చేస్తే జరిగే అనర్థాలు మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని దీనిని సైబర్ క్రైమ్ అండ్ సెక్యూరిటీ అంటారని ఈ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియచేసారు. అనంతరం విభాగాధిపతి ప్రొఫెసర్ అంజన్ బాబు




మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి పిల్లలకు డిజిటల్ లిటరసీ మరియు సైబర్ క్రైమ్ పైన అవగాహన పెంపొందించి సైబర్ మోసాల పట్ల ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు మీకు తెలియజేయాలని మా డిపార్ట్మెంట్ తరఫున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రొఫెసర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలు ముఖ్యంగా మీ సెక్యూరిటీ కోసం వివిధ రకాలైన ఆప్స్ ఏ విధంగా ఉపయోగించాలో వాటిపైన ఎక్కువగా అవగాహన పెంపొందించుకొని సెక్యూరిటీ పొందాలని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మొబైల్ కి వచ్చే లింకుల ద్వారా వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిపైన జాగ్రత్త వహించాలని తెలిపినారు. అనంతరం అన్నం తినే గిన్నెలు, జ్యూస్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్థాలరవిబాబు, ఇంచార్జ్ హెచ్ఎం వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎన్ వి చలపతి, సుధీర్, మాలతి ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ యశ్వంత్ కుమార్, డాక్టర్ మల్లికార్జున్, ఎంసీఏ డిపార్ట్మెంట్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేను మీ సేవకుడిని మాత్రమే, పాలకుడిని కాదు,

**గ్రీవెన్స్ డే ను పూతలపట్టు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లబ్ధి అందాలన్నదే మా ప్రయత్నం**

**మీలో ఒక్కడిగా మీ సమస్యలు పరిష్కరించేందుకు నేను ఎప్పుడు కట్టుబడి ఉంటా**

**ఐరాల ,మార్చి 26 స్వర్ణసాగరం**

ఐరాల మండలం,పూతలపట్టు నియోజకవర్గం ప్రజల నుండి గ్రీవెన్స్ డే కు విశేష స్పందన లభించింది. బుధవారం ఉదయం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని ప్రజల సమస్యలు నేరుగా విని, వారి వద్ద నుండి విన్నతులు స్వీకరించారు. ప్రజల వద్ద నుండి సుమారు 39 విన్నతులు అందాయి. నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరై ఫించన్లు, రోడ్లు, త్రాగునీరు సమస్యలు, విద్యుత్ సమస్యలు, గృహాలు మంజూరు, పోలీసు సంబంధిత సమస్యలు, శ్మశాన వాటికలకు దారులు, భూ సమస్యలు తదితర సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన



మురళీమోహన్ కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని సమస్యలకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల మనిషిగా తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని తెలియజేశారు. మీ సమస్యలు నేరుగా తనకు తెలియజేయాలని, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందాలన్నదే మా ప్రయత్నం అని ఆయన చెప్పారు. ఎవరైనా అర్హులైన వారు సంక్షేమ పథకాలు పొందడంలో ఇబ్బంది పడితే, నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా కర్తవ్యం అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు స్పందించాలని, ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులను సూచించడం జరిగిందన్నారు. నేను ప్రజలకు సేవకుడిని మాత్రమే, పాలకుడిని కాదు ప్రజల కోసం పని చేయడమే తన ధ్యేయంగా భావిస్తున్నట్లు తెలిపారు. మీ భాధలు వినేందుకు, మీ కష్ట సుఖాలలో భాగస్వామ్యం కావడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాన్నారు. సమస్యలను చెప్పి మరచి పోవద్దని సమస్యలకు సమర్ధవంతమైన పరిష్కారం లభించే వరకూ మీ కుటుంబ సభ్యులుగా మీతో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# "ప్రజాభిమాని సోమిరెడ్డి"



**టిడిపి నేత మాజీ ఎంపీటీసీ చావా కోటయ్య నాయుడు జన్మదిన సందర్భంగాశుభాకాంక్షలు**

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 25**

ప్రజాభిమాని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనిమండలంలోని సౌత్ ఆములూరు కు చెందిన సీనియర్ టిడిపి నేత మాజీ ఎంపీటీసీ చావా కోటయ్య నాయుడు పేర్కొన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నెల్లూరులో ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో మంత్రిగా ఎమ్మెల్సీగా ప్రస్తుతం శాసనసభ్యునిగాఅభివృద్ధి పథంలో తీసుకుపోవడాన్ని ఆయన అభినందించారు. ఎన్నికల్లో గెలిచిన ఓడినప్రజాక్షేత్రంలో పనిచేసే వ్యక్తిగా కొనియాడారుఈ అభినందనలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర టిడిపి నాయకులు ఉన్నారు

# నెల్లూరు లో 60వ త్యాగరాజ ఉత్సవాలు

**నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 25**



నెల్లూరులో ఎంతో ప్రతిష్టాత్మకంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న 60వ త్యాగరాయ ఉత్సవాలు బుధవారం ముగిశాయి. గాన గంధర్వుడు పద్మాభూషణ్ ఎస్పీ బాలసుబ్రమణ్యం తండ్రి సాంబమూర్తి డాక్టర్ యన మంద్ర వెంకటేశ్వర శాస్త్రి 60 సంవత్సరాల క్రితం నగర సంకీర్తన భిక్షాటన చేస్తూ త్యాగరాజ ఉత్సవాలను ప్రారంభించారు.. ప్రస్తుతం బాలసుబ్రహ్మణ్యం కుమారుడు ఎస్పీ.చరణ్ గౌరవాధ్యక్షుడిగా. వెంకటేశ్వర శాస్త్రి కుమారుడు నాగదేవి ప్రసాద్ శాశ్వత కార్యదర్శిగా ఇతర కార్యవర్గ సభ్యులతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. నవంబర్ నుండి మార్చి వరకు నగర సంకీర్తన చేస్తూ భిక్షాటన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఎంతో ప్రసిద్ధి చెందిన టౌన్ హాల్లో సంగీత కార్యక్రమం మార్చి 19 మొదలై 26న అన్నదాన కార్యక్రమం తో ముగిసింది. ఈ వారం రోజులు 180 కళాకారులు గా త్రం.వాయిలెన్. వీణ. కీబోర్డుతో కనుల విందు చేశారు వీరికి తోడు.మృదంగం వాయిలెన్. తబలా కళాకారులు సహకరించారు. వ్యక్తిగతంగా సామూహికంగా నిర్వహించిన ఈ కార్యక్రమం తో పాటు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ 12 మంది హరికథ కళాకారులతో ఈ వారం రోజులు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి వరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. దాతల సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రపంచంలోనే త్యాగరాజు కు అందిస్తున్న ఘన నివాళిగా చెప్పవచ్చు

# అభివృద్ధి ప్రదాత సోమిరెడ్డిజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత బొబ్బేపల్లి



**నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 25**

సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు పేర్కొన్నారు. సోమిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని బుధవారం జన సైనికులతో కలిసిచంద్రమోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ . సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజానాయకుడు పోరాటయోధుడు పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం తపించే వ్యక్తి మంచి మన సున్న మారాజు కూటమి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి కేక్ కటింగ్, మరియు రక్తదానం చేయడం ఆయనకి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని సర్వేపల్లి నియోజకవర్గం ఆయన కుటుంబం లాగా భావించే వ్యక్తి కాబట్టి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదం కూడా ఎల్లప్పుడూ ఆయనకు ఉంటుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. సర్వేపల్లి నియో జకవర్గ తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు అంకెం సందీప్, పవన్ ముత్తుకూరు మండల నాయకులు బోలా అశోక్ సుమన్, పొదలకూరు మండల నాయకులు నారదసు రవి, వెం కటాచల మండలం నాయకులు సందూరి శ్రీహరి, చెంచయ్య, ఎలికం గిరీష్ అండ్ టీం పాల్గొన్నారు.

# ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ, అపోలో ఆధ్వర్యములో మెగా వైద్య శిబిరము

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరంమార్చి 26**



మండలంలోని మాచర్ల వారి పాలెం గ్రామంలో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరాన్నీ భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (IPP) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (SEIL Energy India Limited) సిఎస్ఆర్ నిధుల సహకారంతో అపో లో టెలి మెడిసిన్ నెట్వర్కింగ్ ఫౌండేషన్ (ATNF) వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మాదాల రూపేష్ మరియు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుహేల్ భాష పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజల నుంచివిశేష స్పందన వచ్చింది. ఈ శిబిరంలో 163 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సీఎస్ఆర్ ప్రతినిధులు, ప్రజలు పాలుగొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత



**పెళ్లకూరు స్వర్ణ సాగరం మార్చ్ 26.**

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు నాయుడుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సంగమేశ్వర రావు వెల్లడించారు. బుధవారం మండల కేంద్రమైన పెళ్ళకూరులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద 10వ తరగతి పరీక్షా సమయంలో పర్యవేక్షించారు. విద్యార్థులందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునేలా తగిన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ రాఘవయ్య, కానిస్టేబుల్ శ్రీనివాసులు ఉన్నారు.

# గణనాథుని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు వేణుగోపాలరావు



స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు

**కాణిపాకం, మార్చ్ 26 స్వర్ణసాగరం**

గణనాథుని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు వేణుగోపాలరావు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాలరావు , స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఈ కార్యక్రమంలో కాణిపాకం ఎస్.ఐ ధరణిధర తదితరులు ఉన్నారు.

# అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన




**కావలి స్వర్ణ సాగరం మార్చి 25**

అవార్డు స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం బ్యాంక్ బుధవారం కావలి లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ నందు డిఈఏఎఫ్ ఆర్థిక సహాయంతో బ్యాంకు సేవలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్ కుమార్ ప్రియా ఎలక్ట్రికల్ సెక్షన్ హెడ్ వసుంధర సివిల్ సెక్షన్ హెడ్ డాక్టర్ తిరుపతి ఫైనాన్షియల్ అడ్వైజర్ డాక్టర్ శివాజీ పాల్గొన్నారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలి అని తనకు జరిగిన సైబర్ క్రైమ్ గురించి ఉదాహరణతో వివరించారు ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న రిజర్వ్ బ్యాంకు మరియు అవార్డు సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుండే డబ్బు విలువ తెలుసుకొని పొదుపు,పెట్టుబడి,రాబడి గురించి అవగాహన కలిగి అందరూ ఆర్థిక క్రమశిక్షణ నేర్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధి సేవలు మరియు నగదు రహిత లావాదేవీల గురించి కళాకారులు నాటికలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అవార్డు సంస్థ ప్రతినిధులు శ్రీనివాసులు పి పి టి ద్వారా రుణపరపతి,సామాజిక భద్రత పథకాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు, లెక్చరర్స్ పాల్గొన్నారు

# మహిళా చట్టలపై అవగాహనా సదస్సు

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 26**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని సంక్రాంతిపల్లి సచివాలయం తగ్గువారిపల్లి ఎస్సి బాలికల వసతి గృహంలో చిత్తూరు జడ్జిలు శ్రీనివాస రావు, బాబు నాయక్,జ్యూడిషల్ జడ్జి పద్మజ ఆధ్వర్యంలో మహిళా చట్టలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబురాజేంద్ర ప్రసాద్,ఎ ఎస్సై మల్లప్ప, హెడ్ కానిస్టేబులు సురేంద్ర, సచివాలయం సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ దృష్టికి రజకుల సమస్యలు





బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి చిలకపాటి

నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 25

నెల్లూరు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ పిలుపుపై రజకుల అభివృద్ధి కోసం మరియు జిల్లాలో రజకుల స్థితిగతుల మీద చర్చించడం జరిగింది. రజకుల అభివృద్ధి కోసం ఎలా చేస్తే బాగుంటుందని ఈడి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది .ఇందులో భాగంగా రజకుల అభివృద్ధి కోసం రజకులకు వాషింగ్ మిషన్లు కరెంటు లేక గ్యాస్ సంబంధించిన ఐరన్ బాక్స్ లు తోపుడు బండ్లు క్లస్టర్ యూనిట్లు గ్రూపులుగా ఏర్పాటు చేసి పెద్ద వాషింగ్ మిషన్లు రోలింగ్ చేసే మిషన్లు 50 ఏళ్లకు పింఛన్లు మరియు రజక కాలనీలు రజక కమ్యూనిటీ హాలు పూర్తి చేసుకునే ప్రతి ఇంటికి షాప్ కి కరెంటు ఉచితంగా ఇవ్వాలని ఇవన్నీ వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రజకుల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి తెలవపరిచి రజకులు అభివృద్ధి కోసం మీ వెంట ఉంటామని ఈడి గారు మాట ఇవ్వడం జరిగింది రజక సంఘం తరుపునుంచి ఆహ్వానం రావడంతో అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి చిలకపాటి మాల్యాద్రి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి చిత్తలూరు రామయ్య గారు కోవూరు నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు అఖిలభారత్ మహా సంఘం జిల్లా అధ్యక్షులు కసుమూరు రమేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు పాతపాటి రాధాకృష్ణ కలవడం జరిగినది

# విలేజ్ హెల్త్ క్లినిక్ పరిశీలించిన జిల్లా టాస్కోర్స్ సభ్యులు



స్వర్ణ సాగరం ఓజిలి మార్చి 26:

మండలంలోని చిలమానుచేను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్మేనిపాడు విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను తిరుపతి జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. గ్రామంలోని గర్భవతులు కు వైద్య పరీక్షల నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న పథకాలను వివరించారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కిషోర్ బాలికలు, గర్భవతులు, బాలింతల కు ఆరోగ్య సలహాలను వివరించడం జరిగింది. విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. క్లినిక్ లో మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాధవ్, వినీషా, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్, కన్నా వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ పరీక్షకు 9 మంది విద్యార్థులు గైర్హాజరు



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 26 :-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో పదవ తరగతి ఫిజిక్స్ పరీక్షకు 602 విద్యార్థులకు గాను 593 మంది హాజరయ్యారని బైరెడ్డిపల్లి ఇన్చార్జ్ ఎంఈవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. 9 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# నల్లగంగమ్మ సేవలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

(శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం



శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేటలో వెలసిన నల్లగంగమ్మ సేవలో బుధవారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. బహదూర్ పేటలో నల్లగంగమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు హాజరైన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల బాలల పట్ల వేదింపులకు పాల్పడితే శిక్షలు తప్పవు

ఎస్పీ నరసింహ

సూర్యాపేట,స్వర్ణసాగరం, మార్చ్26:

వేదింపులకు,దాడులకు గురైన వారికి బరోసా,ధైర్యం కల్పించాలని షీ టీమ్స్, భరోసా సెంటర్స్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మహిళా, పిల్లల రక్షన చట్టాలు, శిక్షల గురించి వివరించాలని భరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందిని ఆదేశించిన జిల్లా ఎస్పీ నరసింహ,బుధవారంజిల్లా కేంద్రం లో జాతీయ రహదారి వెంట గల మహిళా భరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాలను సందర్శించి కార్యలయం నంధు నిర్వహిస్తున్న రికార్డ్స్ ను పరిశీలించారు,సిబ్బంది నిర్వహిస్తున్న పనులులు, మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. భరోసా సెంటర్ సిబ్బంది,షీ టీమ్స్ సిబ్బంది జిల్లాలో పని చేస్తున్న తీరును,వివరించారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి, ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలి, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో రద్ది ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి, విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి ఎలాంటి సమస్య వచ్చిన,రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని,బరోసా సెంటర్, షీ టీమ్స్ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశం, లైంగిక దాడులకు గురైన మహిళల, బాలల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంరక్షణ చర్యలు, కల్పించాల్సిన భద్రత మొదలగు అంశాలపై, కళాశాలల్లో విద్యార్థులకు, సమాజంలో మహిళల భద్రత, రక్షణ చట్టలపై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలు గురించి బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందికి వివరించారు. వేదింపులపై ధైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. పిల్లలపై లైంగిక దాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయి,సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నాము, ఫాస్ట్ ట్రాక్ లో మాదిరిగా నేరాల్లో త్వరగా శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో బారోసా సెంటర్ ఎస్ఐ మౌనిక, షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ, ఏఎస్ఐ లు సైదాభి,సాలయ్య,బరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది.




# నూతన రైల్వే మార్గ పరిధిలోని రైతుల బోర్లకు పరిష్కారం చూపండి

సర్పంచ్ మోహనప్రియ

ఏర్పేడు స్వర్ణ సాగరం:-



ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో ఏర్పేడు పూడి నూతన రైల్వేలైనుకు సంబందించి పంట పొలాలల్లోని బోరులు బావులు చెట్లు మొదలగు వాటి గురించి సర్వే నిర్వహించారు. గ్రామం లోని రైతులకు సంబంది ంచిన నలుగురు రైతుల బోరులు మరియు యం డి పుత్తూరు గిరిజన కాలనీకి త్రాగునీరు అం దించు బోరు కూడా రైల్వే లైను పరిధిలోనికి వస్తున్నవి.వ్యవసాయం కొరకు ఎన్నెన్నో బోర్లు వేయగా చివరకు నీరు వస్తున్న బోర్లమీద రైల్వే లైను వెళ్ళితే మా జీవనాదారం ఎలాగని రైతులు సర్పంచ్‌గారితో మొరపెట్టుకున్నారు. అంతట సర్పంచ్ మోహనప్రియ సర్వే చేస్తున్న అ ధికారులతో సంప్రదించి రైతులకు బోర్లకు సంబందిచి పరిష్కారమార్గం చూపాలని కోరారు. మా పై అధికారులకు ఈ విషయం తెలియపరుస్తామని సర్వేకు వచ్చిన అధికారులు తెలియపరిచారు.

# ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.58కోట్లు



శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,58,89,511 వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పైఆదాయంతో పాటు 132.2గ్రాముల బంగారం, 714.3కిలోల వెండి, 193 నోట్లు విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 13వ తేదీ నుంచి 41రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

హుండీ లెక్కింపులో మహిళ చేతివాటం

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో బుధవారం జరిగిన హుండీ లెక్కింపులో తిరుపతికి చెందిన లావణ్య అనే మహిళ చేతివాటం ప్రదర్శించింది. నగదు లెక్కిస్తూ... రూ.98,500 కాజేసింది. ఈమె బయటకు వెళ్లే సమయంలో ఆలయ భద్రతా సిబ్బంది తనిఖీ నిర్వహించగా... నగదు కాజేసిన విషయం బయట పడింది. చీరాలకు చెందిన భ్రమరాంబ సేవా సమితి ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన లావణ్య శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో సేవలు అందిస్తోంది. భ్రమరాంబ సేవా సమితి సభ్యుల సేవలను కూడా హుండీ ఆదాయం లెక్కింపు విధుల్లో ఆలయం వారు వినియోగించుకుంటున్నారు. ఇదే అదనుగా లావణ్య తన చేతివాటం ప్రదర్శించింది. అయితే భద్రతా సిబ్బంది నిఘాతో ఈమె దొరికి పోయింది. ఈ ఘటనపై ఆలయ అధికారులు శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో లావణ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈ ఘటన శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది. గురుదక్షిణామూర్తి సన్నిధిలో నిఘా కెమెరాల నీడన కాకుండా... పాత ఈవో కార్యాలయంలో హుండీ ఆదాయం లెక్కించడం వలన ఈ ఘటన చోటు చేసుకుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం...



ఏర్పేడు స్వర్ణసాగరం :-

తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి ఐఎఫ్ఎస్ పి. వివేక్ మరియు సబ్ డి ఎఫ్ ఓ నాగభూషణం వారి ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కృష్ణాపురం సెక్షన్ సిబ్బంది మరియు ఫీల్డ్ వాచెస్ తో కలిసి బుధవారం ఉదయం సుమారు 4:00 గంటలకు పంగురు హైవే వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సుమారు 5:40 నిమిషాలకు వెంకటగిరి నుండి ఏర్పేడు వైపు వస్తున్న డస్టర్( రెనాల్ట్) వాహనం అధివేకంతో ప్రయాణిస్తున్న గమనించి దానిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా వాహన ఆగకుండా ఏర్పేడు వైపు దూసుకెళ్లింది. వెంటనే మేము వాహనాన్ని వెంబడించగా దాన్ని నెంబర్ %చీ31ూఖ%7299 అని గుర్తించాము సిల్వర్ రంగు డస్టర్ వాహనం దుర్గాపేరి– నచ్చినేరి గ్రామాల మధ్య హైవేపై వదిలేసినట్లుగా కనిపించింది. వాహనాన్ని పరిశీలించగా అందులో చెక్కబడిన 10 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించాము.వాటి మొత్తం బరువు 296 కిలో గ్రాములు దాన్ని సుమారు వాల్యుయేషన్ 5 లక్షలు ఉండొచ్చు. ఈ దుంగలను వాహనంతో సహా స్వాధీనం చేసుకున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి, ఏర్పేడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, పి. పురుషోత్తం, జి.శోభారాణి, ఫీల్డ్ వాచెస్ పొన్నయ్య, జితేంద్ర, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత-



ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో బుధవారం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా తాను కూడా శ్రీకాళహస్తిలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల వద్దకు పాలన తీసుకెళుతోందన్నారు. శాసనసభ్యులు స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం వలన క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవచ్చన్నారు. ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తరువాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కరించినట్లు బొజ్జల వెంకటసురధీర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకపై కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి వీలైనంత త్వరగా ఆ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ ఆలోచలనలకు అనుగుణంగా అధికారులు కూడా పని చేయాలని ఆయన కోరుకున్నారు. ప్రజలకు సంబంధించి ఏదైనా సమస్య అధికారుల దృష్టికి వచ్చినపుడు సానుకూల దృక్పథంతో పరిశీలించాలన్నారు. అవినీతి, అక్రమాలను కూటమి ప్రభుత్వం సహించదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరువణంపల్లిలో కళాజాత అవగాహన ప్రదర్శన



ఐరాల, మార్చ్ 26 స్వర్ణ సాగరం

ఐరాల మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ గ్రామాన కళాజాత బృందంచే పరిశుభ్రత,అంటువ్యాధుల నిర్మూలన మరియు తడిచెత్త పొడిచెత్త తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండల పరిధిలోని బొమ్మసముద్రం పంచాయతీ వారి ఆధ్వర్యంలో తిరువణంపల్లి గ్రామంలో కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం వారు ఎంతో అద్భుతంగా అనేక అంశాలపై తిరువనంపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు,వీరి అద్భుత ప్రదర్శనకి ముగ్దులైన జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో తన గ్రామస్తులతో కలిసి కళాజాత బృందాన్ని దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేసారు. పరిశుభ్రత,అంటువ్యాధుల నివారణ,తడిచెత్త,పొడిచెత్త తదితర అంశాలపై పంచాయతీ వారు నిర్వహించిన తీరును అభినందిస్తూ ప్రతి గ్రామాన ఈ కార్యక్రమం నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో బొమ్మసముద్రం పంచాయతీ సర్పంచ్ రఘు,సెక్రటరీ,గ్రామ పెద్దలు,యువకులు,యూత్ సభ్యులు, మునస్వామి,సుబ్రమణి,మధు,మురళీ,బాబు,నిరంజన్, యశ్వంత్,మహిళలు,పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవోదయ కి ఎంపికైన చెల్లూరు విద్యార్థి



ఏర్పేడు స్వర్ణ సాగరం :-

ఏర్పేడు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెల్లూరు లో చదువుతున్న విద్యార్థి సి. తనుష్ ఇటీవల జరిగిన నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్ష రాసి నవోదయ పాఠశాలకు 6 వ తరగతి ప్రవేశానికి ఎంపిక అయ్యాడని ప్రధానోపాధ్యాయులు శశి ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థి నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు ప్రేమలత, దయాకర్ విద్యార్థిని మరియు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు శశి ప్రకాష్,వెంకటరమణ లను అభినందించారు.


స్వర్ణసాగరం





## బ్రోమాంటిక్ స్టోరీతో వస్తున్న సంపూర్ణేష్ బాబు 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సంపూర్ణేష్ బాబు ఈసారి అన్నదమ్ముల అనుబంధాన్ని కథాంశంగా తీసుకుని "సోదరా" అనే ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా, చిత్రీకరణ పూర్తి చేసుకుని, పోస్ట్–ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటూ ఏప్రిల్ 11, 2025న వేసవి సీజన్‌లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో, క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చంద్ర చగంలా నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. దర్శకుడు మాట్లాడుతూ.. "అన్నదమ్ముల బంధం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఈ సినిమా ఆ బంధాన్ని అద్భుతంగా చూపిస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు నాలుగు పాటలు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన పొందాయి. తెలుగు సినిమాల్లో సోదరుల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ చిత్రం రూపొందింది. ఈ వేసవిలో 'సోదరా' ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందని నమ్ముతున్నాం," అని అన్నారు. నిర్మాత చంద్ర చగంలా మాట్లాడుతూ, "సంపూర్ణేష్ బాబు నుండి ప్రేక్షకులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు, ఆయనలోని కొత్త కోణాన్ని ఈ సినిమాలో చూస్తారు. ఈ చిత్రం విజయం సాధిస్తుందనే ఆశాభావం ఉంది," అని తెలిపారు. "సోదరా" ఈ వేసవిలో అన్నదమ్ముల బంధాన్ని ఆవిష్కరిస్తూ, ప్రేక్షకులకు ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన కొత్త అనుభవాన్ని అందించనుంది. ఏప్రిల్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర బృందం కోరుతోంది.




## రామ్ చరణ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## బర్త్ డే స్పెషల్ అప్‌డేట్ వచ్చేసింది!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఆర్సీ16 మూవీతో బిజీగా ఉన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో ఆర్సీ16 సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇ?చ్చారు. చెర్రీ బర్త్ డే స్పెషల్‌గా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. గురువారం ఉదయం 9 గంటల 9 నిమిషాలకు రిలీజ్ చేయనున్నట్లు ట్విటర్ స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. దీంతో చెర్రీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ సినిమాను స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉంది.



## చిరంజీవి పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి అంటేనే హాస్యానికి, విజయానికి చిరునామా. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మామూలు సక్సెస్ అందుకోలేదు. ఎవరూ ఊహించనంతగా బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టాడు. ఈ సంతోషంలో వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తున్నామని మాటిచ్చేశాడు. కాకపోతే ఈసారి వెంకీమామతో కాదు.. చిరంజీవితో! ఇందుకోసం వైజాగ్ వెళ్లి సినిమా కథ సిద్ధం చేసుకున్నాడు. గ్యాంగ్ లీడర్, రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు రేంజ్‌లో చిరంజీవిని చూస్తారని అభిమానులకు మాటిచ్చాడు. తాజాగా సోషల్ మీడియాలో ఈ సినిమా అప్‌డేట్ ఇచ్చాడు. 'కథ పూర్తయింది. చిరంజీవిగారికి ఫైనల్ స్క్రిప్ట్ చదివి వినిపించాను. నా కథలోని శంకర్ వరప్రసాద్ పాత్రను పరిచయం చేశాను. ఆయనకు చాలా బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు.. త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకు శ్రీకారం చుట్టేద్దాం' అని ఎక్స్(ట్విటర్)లో ట్వీట్ చేశాడు.

### చిరంజీవి ఒరిజినల్ పేరుతో..

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా నిర్మితం కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నాడు. ఇది చూసిన అభిమానులు ఉగాదికి ముందు ఎంత మంచి శుభవార్త చెప్పారు.. ఇంకో బ్లాక్‌బస్టర్ తథ్యం అని కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే చిరంజీవి అసలు పేరు శివశంకర వరప్రసాద్. ఇందులో శివ అనే పదాన్ని తీసేసి మిగతాది యథాతథంగా వాడేశారు. మెగాస్టార్ అసలు పేరును వాడేస్తున్న అనిల్ రావిపూడి సినిమాలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో తెలియాలంటే వచ్చే సంక్రాంతిదాకా ఆగాల్సిందే!



## డ్రాగన్ బ్యూటీ ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సినిమాలో నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్–12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది. ఒప్పుడే ఓ కాస్టింగ్ డైరెక్టర్ యాడ్ కోసం తనను సంప్రదించాడని.. ఆ తర్వాత తొలిసారిగా కన్నడంలో ముగిల్‌పేటలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ వచ్చిందని పేర్కొంది. తనకు ఐదారు సంవత్సరాల వయసు ఉన్న సమయంలో వేదిక చయ్య చయ్య సాంగ్‌కి వేదికపై డ్యాన్స్ చేశానని.. తనకు ఆ సమయంలో కలిగిన ఆనందం ఇప్పటికీ గుర్తుంది అని వివరించింది. మాధురి దీక్షిత్, శ్రీదేవిని అనుకరించే దాన్ని అని చెప్పింది. డ్రాగన్ మూవీలో పల్లవి పాత్ర తనకు మంచి పాత్ర అవుతుందని అశ్వత్ (మారిముత్తు) చెప్పారని.. మొదట ఈ పాత్ర కీర్తి (అనుపమ పోషించిన పాత్ర) కోసం తనను సంప్రదించి కథ చెప్పారని.. ఆ తర్వాత నెల రోజుల వరకు తిరిగి ఏం సమాచారం ఇవ్వకపోవడంతో తాను ప్రాజెక్టులో పని చేసే అవకాశం రాదని భావించానని చెప్పింది.